


# తెలంగాణ క్యాపిటల్

సోమవారం
09.09.2024


# రణరంగంలోకి.. VNR

V.NARENDER REDDY

- పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో నరేంద్రుడు
- ఓటరు నమోదు ప్రారంభించిన అల్ఫోర్స్ అధినేత
- మద్దతును కూడగడుతూ.. ముందుకు సాగుతూ..

(తెలంగాణ క్యాపిటల్ ప్రతినిధి, ఉత్తర తెలంగాణ)

విద్యాసంస్థల ద్వారా ఎంతో మంది పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి. వేలాది మంది పిల్లల భవిష్యత్ తీర్చిదిద్దుతున్న విద్యావేత్త ఆయన. ఆయన ఎంత ఎత్తుకు ఎదిగినా.. ఎక్కడికి వెళ్లినా ఆయన ధ్యాస, శ్వాస అంతా అల్ఫోర్స్ విద్యాసంస్థలపైనే. నిద్రాహారాలు మాని.. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు ఎంతగానో తాపత్రయపడుతుంటారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని.. అడ్మిషన్ల ప్రక్రియ నుంచి ఉపాధ్యాయుల ఎంపిక వరకు ఆయన కనుసన్నల్లోనే జరుగుతుంటుంది. విద్యా రంగంలో వస్తున్న ఆధునిక మార్పులకు అనుగుణంగా తన విద్యాసంస్థల్లో మార్పులు తీసుకొస్తూ ఉన్నారు. డిజిటల్ పరంగా.. మేధా పరంగా నిత్యం ఆధునికత వైపు అడుగులు వేస్తూ విద్యార్థులకు బంగారు భవిష్యత్తును ఇస్తున్నారు. విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా నిష్ణాతుల నుంచి కూడా అభిప్రాయాలు సేకరిస్తూ ఉంటారు. అన్నిరంగాల్లోనూ విద్యార్థులను మెరికల్లా తయారుచేసేందుకు నిర్దిష్ట ప్రణాళికలు సైతం ఆయనే చేస్తుంటారు. అటు టీచర్లకు సైతం.. ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు ఇస్తూ విద్యావ్యవస్థలను నడిపిస్తున్నారు. ఏదేని సందర్భంలో లోపం విద్యార్థివైపు ఉన్నా.. బోధించే టీచర్ల వైపు ఉన్నా దానిని సరిదిద్దేందుకు శ్రమిస్తుంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే నరేందర్ రెడ్డి గమ్యం, లక్ష్యం ఒక్కటే. తనను నమ్మి వచ్చిన విద్యార్థులను మేధావులుగా తీర్చిదిద్దడమే ఆయన ఎంచుకున్న టార్గెట్.



## ఓటరు నమోదు షురూ..

ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎన్నికల బరిలో దిగేందుకు నరేందర్ రెడ్డి ప్రణాళికలు రచిస్తున్నారు. ఇందులో భాగంగా.. సెప్టెంబర్ 6 శుక్రవారం రోజున చైతన్యపురి కాలనీలోని మహాశక్తి, మహాలక్ష్మి ఆలయంలో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఓటరు నమోదు కార్యక్రమం ప్రారంభించారు. దీనికి పెద్ద ఎత్తున స్పందన కూడా లభించింది.



## నరేందర్ రెడ్డి వ్యక్తిగత సమాచారం

## కుటుంబ నేపథ్యం

కరీంనగర్ ఉమ్మడి జిల్లా చొప్పదండి నియోజికవర్గం కొడిమ్యాల గ్రామంలో రిటర్డ్ టీచర్ వుట్కూరి మల్లారెడ్డి లింబమ్మ కు నరేందర్ రెడ్డి నాలుగవ సంతానం నరేందర్ రెడ్డి 08 జూలై 1970 న జన్మించారు. తన విద్యాభ్యాసం కొడిమ్యాల గ్రామంలో ప్రాథమిక విద్య నుండి 1984 లో పదవ తరగతి ప్రభుత్వ పాఠశాల లో పూర్తి చేశారు. 1986 లో కరీంనగర్ సైన్స్ వింగ్ కళాశాలలో ఇంటర్ మీడియట్ పూర్తి చేశారు. 1989 లో శ్రీ రాజరాజేశ్వర డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. 1991 లో ఎంఎస్సీ మ్యాస్ (పీజీ) ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పూర్తి చేశారు. 1991 నుండి 1995 వరకు ట్యూషన్స్ చెప్పారు ఒక ప్రైవేట్ పీజీ కళాశాలలో 1996 లో లెక్చరర్ గా పని చేశారు. 1997 లో అల్ఫోర్స్ జూనియర్ కళాశాల ప్రారంభించారు. 2000 సంవత్సరంలో అల్ఫోర్స్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలు ప్రారంభించారు. 2007 లో అల్ఫోర్స్ పాఠశాలలు ప్రారంభించారు. ప్రస్తుతం తెలంగాణలో ట్యూషన్ మాస్టర్ టు ఎడ్యుకేషన్ లెజెండ్ అనే స్థాయికి ఎదిగాడు. ప్రస్తుతం 50 కి పైగా బ్రాంచీలు... పెట్టి తెలుగు రాష్ట్రాల్లో నెంబర్ వన్ కి ఎదిగాడు నరేందర్ రెడ్డి. భార్య వనజ రెడ్డి డాక్టర్ కూతురు మరియు కొడుకు అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యా అభ్యసిస్తున్నారు.



తెలంగాణ క్యాపిటల్
2 సోమవారం 09.09.2024

> ఇప్పటివరకు విద్యాసంస్థలకు అధిపతిగా ఉన్న వీఎన్ఆర్... ఇప్పుడు ఎమ్మెల్సీ కదనరంగంలోకి దిగబోతున్నారు. అవును.. మీరు విన్నది నిజమే. గతంలోనే ఆయన ఎంపీగా, ఎమ్మెల్యేగా బరిలో నిలుస్తారని వార్తలు వచ్చినా.. వాటిని పెద్దగా పట్టించుకోలేదు. కానీ.. తాజాగా ఎమ్మెల్సీ బరిలో నిలిచేందుకు సిద్ధపడ్డారు. అందుకు.. కసరత్తు సైతం ప్రారంభించారు. ఇప్పటికే గ్రౌండ్ వర్క్ అంతా కంప్లీట్ చేసుకున్నారు. వీలు చిక్కినప్పుడల్లా విద్యావేత్తలను కలుస్తూనే ఉన్నారు.

## ఎన్నో అవార్డులు నరేందర్ రెడ్డి సొంతం

విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్నందుకు గాను నరేందర్ రెడ్డిని ఎన్నో అవార్డులు వరించాయి. ఎన్నో సంస్థల సైతం ప్రతిష్టాత్మక అవా ర్డులను నరేందర్ రెడ్డికి అందించాయి. విద్య, క్రీడల్లో సేవలకు గాను ఢిల్లీకి చెందిన ఎకనామిక్ గ్రోత్ ఫౌండేషన్ వారి ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డుతో సత్కరించింది. ఢిల్లీకి చెందిన ఓ స్వచ్ఛంద సంస్థ వారితో ఇందిరాగాంధీ సద్భావన అవార్డు, విశాఖపట్టణానికి చెందిన ఆంధ్రప్రదేశ్ కల్చరల్ అవేర్‌నెస్ సొసైటీ బెస్ట్ సిటిజన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ అవార్డునిచ్చింది. శ్రీనివాస రామానుజన్ ఒలింపియాడ్ ఫౌండేషన్ వారి ప్రతిష్టాత్మకమైన 'ఏపీజే అబ్దుల్ కలాం పురస్కారం' అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృత అధ్యాపకుల సంక్షేమ సంఘం నుంచి 'సంస్కృత బంధు పురస్కారం' వంటి ఎన్నో సత్కారాలు, అవార్డులు వరించాయి.

# రణరంగంలోకి.. VNR





## టార్గెట్ ఎమ్మెల్సీ.. గెలుపు ఈజీనే..!

ఇప్పటివరకు విద్యాసంస్థల అధినేతగా ఉన్న నరేందర్ రెడ్డి.. ఈసారి ఎమ్మెల్సీగా బరిలోకి దిగి అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. నరేందర్ రెడ్డికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పరిచయాలు ఆయనను గెలిపిస్తాయని విద్యా నిపుణులు చెబుతున్నారు. మరోవైపు.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యువజన విద్యార్థి సంఘాలు సైతం ఆయనకు సపోర్టుగా నిలుస్తున్నాయి. పార్టీలకు అతీతంగా ఆయనకే మా మద్దతు అంటున్నారు. అలాగే.. ఆయన విద్యాసంస్థల్లోని విద్యార్థులూ ఉన్నారు. వారికితోడు.. గతంలో ఆయన విద్యా సంస్థల్లో చదివి.. ఎక్కడెక్కడో ఉద్యోగాలు చేస్తున్న వారి సంఖ్య సైతం లక్షల్లోనే ఉంది. దాంతో గెలుపు నల్లేరు మీద నడకేనని అంటున్నారు.

## ట్యూషన్ చెప్పుకుంటూ.. విద్యాసంస్థకు అధినేతగా..

ఒకప్పుడు నరేందర్ రెడ్డి జీవితం ముళ్లబాటే అని చెప్పాలి. చిన్ననాటి నుంచి ఎన్నో కష్టాలు పడి ఈ స్థాయికి వచ్చారు. కేవలం 11 మంది విద్యార్థులతో ఒక అద్దె గదిలో ట్యూషన్ ప్రారంభించిన నరేందర్ రెడ్డి.. విద్యాసంస్థను ప్రారం భించి.. దానిని ఈ స్థాయికి తీసుకురావడంలో ఉన్న కృషి వర్ణించలేనిది. ట్యుటోరియల్ సంస్థ తో పురుడు పోసుకున్న ఆయన జీవిత ప్రస్థానం ఇప్పుడు అందనంత ఎత్తుకు ఎదిగిందని చెప్పొ చ్చు. ఇప్పుడు వేల మందికి ప్రపంచ ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నారు. వేలాది మందికి ఉద్యోగాలు కల్పిస్తూ ఉపాధిని ఇస్తున్నారు.

## వరుసగా సమావేశాలు..

నరేందర్ రెడ్డి ఓటు నమోదుతోపాటు నిత్యం సమావేశాలు, మీటింగులతో ముందుకు సాగుతున్నారు. టీపీజేఎంఏ (తెలంగాణ ప్రైవేటు జూనియర్ కళాశాలల మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్) అధ్యక్షుడిగానూ నరేందర్ రెడ్డి కొన సాగారు. దాంతో నిత్యం నరేందర్ రెడ్డి కరీంనగర్ , మంచిర్యాల , చెన్నూర్ , నిజామాబాద్ , సిద్ధిపేట లోని జూనియర్ జూనియర్ కళాశాలల సంఘాలు, పాఠశాలల సంఘాలు, పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయ బృందాలు, టీఎన్జీవోలు, ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘాలతో సమావేశాలు నిర్వహిస్తూ దూసుకెళ్తున్నారు. అలాగే.. విద్యార్థి సంఘాలు, డిగ్రీ కళాశాలల సంఘాలతో సమావేశాలు పెడుతున్నారు. ఏ సంఘాన్ని సైతం వదల కుండా బిజీబిజీగా గడుపుతున్నారు.

## ఆయనంటే విద్యార్థులకు ఎంతో ఇష్టం

అల్ఫోర్స్ విద్యాసంస్థలకు నరేందర్ రెడ్డి చైర్మన్. ఆయన చైర్మన్ అయినప్పటికీ ఆ హోదాను ఏనాడూ చూపించుకోరు. చాక్‌పీస్ పట్టి దొరికిన ఖాళీ సమయాల్లో విద్యార్థులకు పాఠాలు చెబుతుంటారు. లెక్కల చిక్కులను తన తెలివితో చాకచక్యంగా అలవోకగా విడమరిచి విద్యార్థులకు వివరిస్తుంటారు. దాంతో విద్యార్థుల్లో ఎంతో హుషారు కనిపిస్తూ ఉంటుంది. అందుకే.. వీఎన్ఆర్ అంటే విద్యార్థులకు సైతం ఎంతగానో ఇష్టం.





## ఇప్పటికీ కాంగ్రెస్‌లోనే..

రాష్ట్రవ్యాప్తంగా తనకంటూ ఓ ఐకాన్‌ను సృష్టించుకున్న అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి 2018లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటి నుంచి ఆయన పార్టీనే పట్టుకొని ఉన్నారు. ఆ సమయంలో అసెంబ్లీ టికెట్ ఆశించినా తరువాత పెద్దగా ఆయన ఆసక్తి చూపలేదు. దాంతో ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ తరఫున క్యాంపెయింగ్ నిర్వహించారు. ఆ తరువాత జరిగిన పలు ఎన్నికల్లోనూ తన వంతు పాత్ర పోషించారు. మొన్నటి 2023 అసెంబ్లీ ఎన్నికల వేళ కూడా నరేందర్ రెడ్డి పేరు ప్రముఖంగా తెరపైకి వచ్చింది. కానీ.. పోటీ చేసేందుకు ఆయన పెద్దగా ఆసక్తి చూపలేదు. మరోవైపు.. ఎంపీగానూ పోటీచేస్తారని పలు వార్తలు వచ్చాయి. ఆ దిశగానూ ఆయన ఆలోచన చేయలేదు. ఇక ఇప్పుడు ఎమ్మెల్సీగా బరిలోకి దిగుతుండడం అందరినీ ఆలోచనలో పడేసింది.

## టికెట్ ఇచ్చేందుకు పార్టీల్లో పోటీ..

మరోవైపు.. ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చేందుకు అటు పార్టీలు సైతం పోటీపడుతున్నట్లు తెలుస్తోంది. ముందునుంచి కాంగ్రెస్‌లో ఉన్న నరేందర్ రెడ్డికి అదే పార్టీ నుంచి ఎమ్మెల్సీ టికెట్ దక్కొచ్చని ప్రచారం జరుగుతోంది. ఒకవేళ ఆ పార్టీ ఇవ్వకుంటే ఇతర పార్టీలు ఇచ్చేందుకు ఆసక్తి చూపుతున్నాయని తెలుస్తోంది. ఎందుకంటే.. రాష్ట్రవ్యాప్తంగా ఎంతో పలుకుబడి ఉన్న విద్యావేత్త నరేందర్ రెడ్డి. అందుకే.. ఆయనకు టికెట్ ఇస్తే విజయం తప్పకుండా వరిస్తుందని పార్టీలకు సైతం అర్థమైనట్లుగా తెలుస్తోంది. దాంతో పార్టీలు కూడా ఆయనను కాంగ్రెస్ నుంచి దూరం చేసి తమతమ పార్టీల్లో చేర్చుకునేందుకు ఉవ్విళ్లూరుతున్నాయని సమాచారం.

## పార్టీలకు అతీతంగా నరేందర్ రెడ్డికి క్రేజ్

ఒక ప్రైవేట్ విద్యాసంస్థ నిర్వహిస్తున్న యాజమాన్యం పై విద్యార్థి సంఘాలు యువజన సంఘాలు పాజిటివ్ గా ఉండటమే గొప్ప అలాంటిది తెలుగు రాష్టాల్లో వందల క్యాంపస్ లు ఉన్న విద్యాసంస్థలు చాలా ఉన్నాయి కానీ కేవలం నరేందర్ రెడ్డి జన్మదినకి తప్ప ఎవరి జన్మదినానికి అంతలా తాకిడి ఉండదు పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు , విద్యార్థి యువజన సంఘాలు , స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు , పాత్రికేయులు మేధావులు కలిసి సన్మానాలు చేస్తూ ఉంటారు. రాజకీయ నాయకులకంటే ఎక్కువ క్రేజ్ అయిన స్వంతం చిన్న స్థాయి కార్యకర్త నుండి మంత్రి వరకు మర్యాదలో తేడా రానివ్వడు అందుకే ఆయన తెలంగాణ ఎడ్యుకేషన్ లెజెండ్ అయ్యాడు నరేందర్ రెడ్డి ఎం ఎల్ సీ పోటీలో ఉంటే ప్రత్యర్థి అభ్యర్థులకు ఓటమి తప్పదు. తన స్వంత ఓటు బ్యాంక్ 50 వేలకు పై చిలుకు ఉంటది. రెడ్డి సామాజిక వర్గం ఆయనకు కలిసొచ్చే అంశం.